
రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476
క్విక్ టుడే

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక



EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 270 | సోమవారం 23 జూన్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# యుద్ధ రంగంలోకి అమెరికా ఎంట్రీ

## ఇరాన్‌పై B-2 స్పిరిట్ బాంబర్లతో దాడులు

**మిడ్‌నైట్ హ్యామర్ మిషన్ పేరుతో అణుకేంద్రాలపై దాడి**

**ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలు విధ్వంసం**



**న్యూఢిల్లీ, జూన్ 22 (క్విక్ టుడే న్యూస్):**

ఇరాన్ అణు కార్యక్రమానికి గట్టి దెబ్బ తగిలేలా అమెరికా భారీ వైమానిక దాడులకు దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఆదేశాలతో 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో బాంబర్లతో విరుచుకుపడింది. గత కొన్ని దశాబ్దాలలో ఇదే అతిపెద్ద వైమానిక చర్య అని భావిస్తున్నారు. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న కీలక అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. "అధ్యక్షుడు ట్రంప్ రూపొందించిన ఈ ఆపరేషన్ సాహసోపేతమైనది, అద్భుతమైనది. అమెరికా నిరోధక శక్తి తిరిగి వచ్చిందని ఇది ప్రపంచానికి చాటింది. అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ తో పాటు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ ఎయిర్ ఫోర్స్ జనరల్ డాన్ కెయిన్ కూడా వివరాలు వెల్లడించారు. ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ నగరాల్లోని ఇరాన్ అణు కేంద్రాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని, విధ్వంసం అంచున ఉన్నాయని ప్రాథమిక నష్ట అంచనా నివేదికలు చెబుతున్నాయని వారు తెలిపారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేశాం అని హెగ్సెత్ అన్నారు. "ఈ ఆపరేషన్ ఇరాన్ సైనికులు లేదా ప్రజలను లక్ష్యంగా చేసుకోలేదు" అని ఆయన స్పష్టం చేశారు. "ఈ మిషన్ ఇరాన్ లో ప్రభుత్వ మార్పు కోసం కాదు. ఇరాన్ ప్రభుత్వాన్ని కూల్చడం మా లక్ష్యం కాదు. ఇరాన్ అణు కార్యక్రమం వల్ల మా జాతీయ ప్రయోజనాలకు ఎదురయ్యే ముప్పును నిర్వీర్యం చేయడానికే అధ్యక్షుడు (డొనాల్డ్ ట్రంప్) ఈ కచ్చితమైన ఆపరేషన్‌కు అనుమతించారని వివరించారు.

దాడి అనంతరం శాంతి చర్చల కోసం ఇరాన్‌కు బహిరంగంగా, అంతర్గతంగా సందేశాలు పంపుతున్నామని కూడా ఆయన తెలిపారు. శాంతి కోసం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు కోరినప్పటికీ, ఇరాన్ పట్టించుకోలేదని గుర్తుచేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా, ఏడు B-2 స్పిరిట్ బాంబర్లు మొత్తం పద్నాలుగు 30,000 పౌండ్ల బరువున్న జీబీయూ-57 భారీ విధ్వంసక బాంబులను జారవిడిచాయి. ఇవి భూగర్భంలో లోతుగా నిర్మించిన ఫోర్డో, నతాంజ్ అణు కేంద్రాలపై పడినట్లు సమాచారం. ఇస్ఫహాన్‌లోని లక్ష్యాలపై జలాంతర్గామి నుంచి టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 23 జూన్ 2025
quicktodaynews.com


# అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు

## ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్




**మహబూబాబాబాద్ జూన్ 23(క్విక్ టు డే న్యూస్)**

దేశంలోని అసంఘటిత రంగ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు. అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర కమిటి సమావేశం ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి నర్సయ్య అధ్యక్షతన మహబూబాబాద్ పట్టణంలోని మత్స్యకార్మిక సంఘ భవన్ లో ఆదివారం జరిగింది. ఈ సమావేశం ఆరంభంలో ఇటీవలె కాశ్మీర్లో ఉగ్రవాద మూకల దాడిలో మృతి చెందిన వారికి, అలాగే ఆపరేషన్ కగార్ లో కేంద్ర బలగాల చేతిలో మృత్యువాత గురైన మావోయిస్టు నేతలకు, తెలంగాణ సాయుధ పారాట యోధురాలు సిపిఐ సీనియర్ నాయకురాలు సుగుణ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు తీవ్ర సంక్షోభానికి గురవుతున్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో కూలీ, గృహపని, నిర్మాణ, వ్యవసాయ రంగ కార్మికులు ఎలాంటి పని భద్రత లేకుండా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కనీస వేతనాలు అందక పోవడం, పిఎఫ్, ఈఎస్సై వంటి ప్రయోజనాల లేకపోవడం, ఆరోగ్య భద్రత లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతున్న ఈ కార్మికులను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు కేవలం ప్రచారపు పరిమితుల్లోనే ఉన్నాయని, వాస్తవంగా క్రియాశీలంగా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఆరోగ్య బీమా, పెన్షన్ లాంటి హక్కులను కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. అలాంటి కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా శ్రామిక సంఘాలు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా ఏఐసిటియు ముందుండి పోరాడుతుందని అన్నారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట జూన్ 22 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్షి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యానా రాయణస్వామి వ్రత్రాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు.